TGTEL/26/A4985

# ఆదాబ్ సైబరాబాద్

ADAAB CYBERABAD

ఎడిటర్ : బిఎస్ శివ కుమార్ | సంపుటి : 1 | సంచిక : 22 | బుధవారం, ఆగస్టు 05, 2026, | పేజీలు - 4 | వెల: 5/-

EDITOR : BILLALPURSARA SHIVA KUMAR | VOLUME : 1 | ISSUE: 22 | 05-08-2026 (WEDNESDAY) | PAGES: 4 | RS : 5/-

### సెప్టెంబర్ 1 నుంచి అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు

## టీ–ఫైబర్ ఇంటర్నెట్:



**హైదరాబాద్:** తెలంగాణలోని అన్ని ప్రభుత్వ కా ర్యాలయాలకు సెప్టెంబర్ 1 నుంచి టీ–ఫైబర్ ద్వారానే ఇంటర్నెట్ సేవలు అందించా లని అధికారులను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. రాష్ట్ర సచివా లయంలో టీ–ఫైబర్ సేవల విస్తరణపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా నిర్ణీత గడువులోగా రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి టీ-ఫైబర్ కనెక్టివిటీ కల్పించాలని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 1 తర్వాత ఏ ప్రభుత్వ శాఖ కూడా ప్రైవేట్ ఇంటర్నెట్ సేవలను వినియోగిస్తూ బిల్లులు చెల్లించవద్దని మంత్రి ఆదేశించారు.
ప్రభుత్వ నిధుల ఆదాతో పాటు ఏకీకృత డిజిట ల్ నెట్‌వర్క్ ఏర్పాటు లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ విభాగాలు వినియోగిస్తున్న టీ–స్వాన్ (౧-ాఔూచీ) నెట్‌వర్క్‌ను వచ్చే నెల రోజుల్లో పూర్తిగా టీ–ఫైబర్‌కు బదిలీ చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన గడువు విధించారు. ఈ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపుదిద్దుకుంటున్న ఫ్యూచర్ సిటీకి అత్యాధునిక టీ–ఫైబర్ కనెక్టివిటీ కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని శ్రీధర్ బాబు ఆదేశించారు. నాణ్యమైన బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచిం చారు. గడువులోగా లక్ష్యాలను పూర్తి చేసి తెలం గాణను దేశంలోనే అత్యుత్తమ డిజిటల్ కనెక్టివి టీ కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నారు. ఇందు కు అధికారులంతా సమన్వయంతో పనిచే యాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు.

### ఈనెల 17 నుంచి సెప్టెంబర్ 10 వరకు రేవంత్ రెడ్డి

# విదేశీ పర్యటనలు


- రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించేందుకు విదేశీ పర్యటనలకు వెళ్లనున్న సీఎం
- మంగళవారం రాత్రి దిల్లీకి వెళ్లనున్న ముఖ్యమంత్రి



రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలకు వెళ్లనున్నారు. ఈనెల 17 నుంచి సెప్టెంబరు 10 మధ్య నాలుగు దేశాల్లో పర్యటించేందుకు ఏర్పాట్లు చేశారు. యూకే, అమెరికా, జర్మనీ, చైనా దేశాల్లో సీఎం రేవంత్‌రెడ్డి బృందం పర్యటించనుంది. పలువురు పారిశ్రామిక వేత్తలతో సమావేశాలు కానున్నారు. ఫ్యూచర్‌సిటీలో పెట్టుబడులతో పాటు రాష్ట్రంలో విదేశీ యూనివర్సిటీలు, క్రీడలు, శిక్షణ సంస్థల భాగస్వామ్యంపై చర్చించనున్నారు. ఈనెల 16న ప్రత్యేక అసెంబ్లీ సమావేశం నిర్వహించి 21ఏళ్లకే చట్టసభలకు పోటీ చేసే అవకాశం ఉండాలంటూ తీర్మానం చేసే అవకాశం ఉంది. రాత్రి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిల్లీ వెళ్లనున్నారు. రేపు అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌తో పాటు పలువురు కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రానికి సంబంధించిన పలు అనుమతులు, నిధులపై చర్చించనున్నారు. ఈనెల 17 నుంచి సెప్టెంబర్ 10 వరకు : తెలంగాణలో ప్రపంచస్థాయి విద్యా ప్రమాణాలను తీసుకురావడం, యువతలో అం తర్జాతీయ స్థాయి నైపుణ్యాలను పెంపొ ందించడం, క్రీడారంగాన్ని మరింత బలో పేతం చేయడం లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటన చేపట్టను న్నారు. ఈ నెల 17 నుంచి సెప్టెంబర్ 10 వరకు విదేశీ పర్యటన చేయను న్నారు. హైదరాబాద్ నుంచి ముందుగా యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే)కు, అక్కడి నుంచి అమెరికాకు సీఎం వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం : ఈ పర్యటనలో ముఖ్యమంత్రి సలహాదారు కె.రామకృష్ణారావుతో పాటు పలువురు ఉన్నతాధికారులు కూడా పాల్గొనే అవకాశం ఉంది. ఆయా దేశాల్లో ప్రభుత్వ, విద్యా, క్రీడా రంగాలకు చెందిన ప్రముఖులతో సమావేశాలు నిర్వహించి తెలంగాణ అభివృద్ధికి అవసరమైన సహకారంపై చర్చించనున్నారు.

### పేదరికం లేని సమాజం

## చూడాలనేది నా కల




**అమరావతి, ఆగస్టు 4:** రాష్ట్ర సమగ్ర సమాచారం ప్రజలకు తెలపడం ముఖ్యమని సీఎం చంద్రబాబు అన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆర్థికశాఖపై శ్వేతపత్రం విడుదల చేసిన సీఎం చంద్రబాబు 2024 నాటి పరిస్థితులు, తాజా పరిస్థితులపై వాస్తవాలు ప్రజల ముందు పెట్టారు. రెండు రాష్ట్రాలు అభివృద్ధి చేశా: ప్రజ లకు ఆర్థిక పరిస్థితిపై సమగ్ర సమాచారం చెబుతున్నట్లు సీఎం వివరించారు. ఇదొక చారి త్రక అంశమన్నారు. కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన నాటి నుంచి ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశామన్నారు. ఎప్పటికప్పుడు ప్రోగ్రెస్ రిపోర్టులు ప్రజలకు తెలియజేయాలని అధికారు లకు సూచించారు. ప్రభుత్వం బాగా పని చేస్తుందనేందుకు భోగాపురం విమానాశ్ర యం ప్రారంభోత్సవం నిదర్శనమన్నారు. ప్రభుత్వం పనిచేస్తే ప్రజలు ఎలా స్పందిస్తారో అన్నదానికి భోగాపురం ఉదాహరణ అని హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తు అనుసంధానానికి అంతర్జా తీయ గేట్‌వేగా తయారు చేశామన్నారు. సమై క్యాంధ్రప్రదేశ్‌లో తెలుగు జాతి కోసం అభివృద్ధి చేశామని, రెండు రాష్ట్రాలు కూడా తానే అభివృద్ధి చేసినట్లు సీఎం పేర్కొన్నారు. 'సంపద పెరిగితే ఉపాధి పెరుగుతుంది. మార్పు తేవాలనే పీ4 కార్యక్రమం తీసుకొచ్చాం.

### కాంగ్రెస్ అబద్ధాలకు 'కాళేశ్వరం'

## నీళ్లే సమాధానం





**హైదరాబాద్:** కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాలకు క్షేత్రస్థాయి లోని నీళ్లే సరైన సమాధానం చెబుతున్నాయని బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె.టి. రామారావు (కేటీఆర్) పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తన ప్రాముఖ్యతను మరొకసారి చాటిచెబుతోందని ఆయన సోమవారం సోషల్ మీడియా ప్లాట్ ఫార్మ్ 'శ' (ట్విట్టర్) వేదికగా వ్యాఖ్యానించారు. "రెండు లక్షల ఎకరాలకు భరోసా!" కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా శ్రీరాంసాగర్ () వరద కాలువను 'రివర్స్ పంపింగ్' పద్ధతిలో పునరుజ్జీవింపజేస్తున్న దృశ్యాలను కేటీఆర్ పంచుకున్నారు. వరద కాలువ పరిధిలోని రాంపూర్, రాజేశ్వరరావుపేట పంప్‌హౌస్‌ల నుండి నీటిని నిరంతరాయంగా ఎత్తిపోస్తున్నట్లు తెలిపారు. ఈ ఎత్తిపోతల ద్వారా సుమారు 2 లక్షల ఎకరాల ఆయకట్టుకు పుష్కలంగా సాగునీరు అందుతోందని, ఇది తెలంగాణ రైతన్నల పంటలకు కొండంత భరోసానిస్తోందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. "రైతులకు నిజా నిజాలు తెలుసు' 'కాంగ్రెస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్ని అబద్ధాలు, దుష్ప్రచారాలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదని కేటీఆర్ అన్నారు. పచ్చని తమ పొలాల్లో నేరుగా ప్రవహిస్తున్న కాళేశ్వరం జలాలను కళ్లారా చూస్తున్న తెలంగాణ రైతాంగానికి ఏది నిజమో, ఏది అబద్ధమో స్పష్టంగా తెలుసని ఆయన స్పష్టం చేశారు.

## డిఫాల్ట్ మిల్లర్లపై కఠిన చర్యలకు సన్నాహాలు

- సీఎంఆర్‌పై మంత్రి ఉత్తమ్ ఫోకస్



**హైదరాబాద్, ఆగస్టు 4:** తెలంగాణలో కస్టమ్ మిల్లింగ్ రైస్(సీఎంఆర్) వ్యవస్థపై పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక సమీక్ష నిర్వహించారు. సీఎంఆర్ వ్యవస్థలో పారదర్శకత, సాంకేతిక సంస్కరణల పై చర్చించారు. గత 10–12 ఏళ్లుగా సీఎంఆర్‌లో జరిగిన వ్యవహారాలపై లోతుగా పరిశీలన చేపట్టారు. ప్రభుత్వానికి సీఎంఆర్ బకాయిలు చెల్లించని డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు సమాచారం. బకాయిల వసూళ్లపై ప్రత్యేకంగా దృష్టిసారించారు. ఇప్పటివరకు నిర్వహించిన విజిలెన్స్ దాడులు, నమోదైన కేసులు, వాటి దర్యాప్తు పురోగతిపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. జిల్లాల వారీగా రైస్ మిల్లర్ల పనితీరు, సీఎంఆర్ బకాయిల పరిస్థితి, డిఫాల్ట్‌ల వివరాలపై అధికారులు నివేదికలు సమర్పించారు. ప్రభుత్వ ఆస్తుల రక్షణకు కొత్త వ్యూహాలను రూపొందించాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించి పౌర సరఫరాల శాఖ, విజిలెన్స్, లీగల్ విభాగాల ఉన్నతాధికారులకు సమావేశా నికి హాజరుకావాలని ఆదేశాలు జారీ అయ్యా యి. రైతుల ప్రయోజనాలను పరిరక్షించడం, ప్రభుత్వ నిధుల రక్షణే ఈ సమావేశం ప్రధాన లక్ష్యమని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

### మెటాపై కేసు నమోదు చేసిన ఆ డీసీపీని..

## రేవంత్‌రెడ్డి బదిలీ చేశారు



**హైదరాబాద్, ఆగస్టు 4 :** ప్రధానమంత్రి నరేంద్రమోదీపై అభ్యంతరకర పోస్టులు పెట్టిన వారిపై ఫిర్యాదు చేయడం రాజ్యాంగ హక్కు అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యా నించారు. మెటాపై కేసు నమోదు చేసిన డీసీపీ ఆనంద్ బాబుని తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేసిందని పేర్కొన్నారు. (మంగళవారం) కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. రాజ్యాం గం ప్రకారం పని చేసిన ఆ అధికారిని సీఎం రేవంత్‌రెడ్డి శిక్షించా రని తెలిపారు. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు రేవంత్‌రెడ్డి ఆ డీసీపీని ట్రాన్స్‌ఫర్ చేశారని ఆరోపించారు. చట్టప్రకారం నడిచే అధికారులపై సీఎం వేటు వేస్తున్నారని ధ్వజమెత్తారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఫోన్‌ట్యాపింగ్ చేసి అధికార దుర్వినియోగం చేసిందని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం అదే తరహాలో వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై సోషల్ మీడియా సంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ మద్దతుతో ఉన్న టీవీకే ప్రభుత్వంలో... సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ప్రతిపక్ష నేతను అరెస్ట్ చేశారని తెలిపారు. మరి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడ కేసులు నమోదు చేసిన అధికారులను శిక్షిస్తోందని అన్నారు. రేపు రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కూడా ఇలానే వదిలేస్తారా.

### నీట్ ప్రవేశాలకు

## సర్వం సిద్ధం


- 13 నుంచి రాష్ట్ర స్థాయి సీట్లకు ?

**కౌన్సిలింగ్ ప్రక్రియ**

**న్యూ ఢిల్లీ :** వైద్య విద్య అభ్యసించాలనుకునే విద్యార్థులకు డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యా లయం కీలక అప్‌డేట్ ఇచ్చింది. నీట్ ప్రవే శాల కౌన్సెలింగ్‌కు సంబంధించి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వర్సిటీ వైస్–ఛాన్స లర్ డాక్టర్ చంద్రశేఖర్ ప్రకటించారు. సాంకే తిక కారణాల వల్ల ఆలిండియా కోటా కౌన్సె లింగ్ ఒకరోజు ఆలస్యంగా ప్రారంభం కాను ందని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బ ందులు కలగకుండా కట్టుదిట్ట మైన చర్యలు తీసుకున్నట్లు వెల్లడించా రు. ఆలిండి యా కోటా సీట్ల భర్తీకి సంబంధిం చిన కౌన్సెలింగ్ ఇవాల్టి నుంచే ప్రారంభం కావాల్సి ఉంది. అయితే, కొన్ని సాంకేతిక కారణాల రీత్యా అది సాధ్యపడలేదు. దీంతో ఈ కౌన్సెలింగ్ ప్రక్రియను వీసీ డాక్టర్ చంద్రశేఖర్ వెల్లడించారు. ఇక రాష్ట్ర కోటా సీట్లకు సంబ ంధించిన కౌన్సెలింగ్‌ను ఈ నెల 13వ తేదీ ప్రారంభిస్తామని ఆయన ప్రకటించారు.

### నటి త్రిషపై వివాదాస్పద వ్యాఖ్యలు

## మద్రాస్ హైకోర్టు బెయిల్ మంజూరు



**మద్రాస్ :** సినీ నటి త్రిషపై అసభ్య వ్యాఖ్యల కేసులో తమిళ నాడు ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్‌కు మద్రాస్ హైకోర్టు బెయిల్ మంజూరు చేసిం ది. పిటిషనర్‌ను రిమాండ్‌కు తరలించే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని అడ్వకేట్ జనరల్ విజయ నారాయన్ పేర్కొనడంతో కోర్టు బెయిల్ మంజూరు చేసింది. విచారణ తర్వాత స్టేషన్ బెయిల్‌పై ఉదయనిధిని విడిచిపెడతామని కోర్టు కు తెలిపారు. ఈ వాదనలను పరిగణలోకి తీసు కున్న కోర్టు పోలీసుల విచారణకు సహకరించా లన్న షరతుతో ఉదయనిధికి బెయిల్ మంజూరు చేసింది. అంతకుముందు తంజావూరు పోలీసు లు ఉదయనిధిని ఆయన నివాసంలో అరెస్టు చేశారు. ఈ క్రమంలో డీఎంకే కార్యకర్తలు, పోలీసు లకు మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో పలువురు డీఎంకే కార్యకర్త లను పోలీసులు అరెస్టు చేశారు. అయితే, తనపై వస్తున్న ఆరోపణలను తమిళనాడు ప్రతిపక్షనేత ఉదయనిధి స్టాలిన్ తీవ్రంగా ఖండించారు. కావాలనే తనపై తప్పుడు ప్రచారాన్ని సృష్టిస్తున్నారని మండిపడ్డారు. తాను అనని మాటలను అన్నట్లు చూపించడానికి 'కట్, కాపీ, పేస్ట్' ఎడిటింగ్ పద్ధతులను ఉపయోగించి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేశారని వ్యాఖ్యానించారు. ఇటువంటి బెదిరింపులకు తాను భయపడనని, ఈ కేసును న్యాయపరంగా ఎదుర్కొంటానని తెలిపారు. అలాగే, తన అరెస్టుపై పోలీసుల చర్యను ఒక "కామెడీ"గా అభివర్ణించారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న అనంతరం ఉదయనిధి మీడియాతో మాట్లాడారు.

# విద్యార్థుల క్యూ తెలంగాణ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భారీగా పెరిగిన అడ్మిషన్స్

**– అడ్మిషన్లలో చారిత్రాత్మక పెరుగుదల అంటున్న సంబంధిత అధికారులు**

**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్ :** తెలంగాణలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలపై విద్యార్థులు, తల్లిదండ్రుల విశ్వాసం రోజురోజుకూ పెరుగుతోంది. 2026--27 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్లు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం (ఫస్ట్ ఇయర్)లో మొత్తం 85,453 మంది విద్యార్థులు చేరగా, గత ఏడాదితో పోలిస్తే ఇది సుమారు 14 శాతం పెరుగుదల. ప్రస్తుతం ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ కలిపి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మొత్తం 1,64,730 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ (టీజీబిఐఇ) కార్యదర్శి అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్లు పెరగడం రాష్ట్ర ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనమని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం నాణ్యమైన, సమగ్ర, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన విద్యను అందించేందుకు విద్యా సంస్కరణలు, ఆధునిక మౌలిక సదుపాయాలు, డిజిటల్ లెర్నింగ్, విద్యార్థి సంక్షేమ పథకాలు, పరిశ్రమలతో భాగస్వామ్యానికి ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.

**– పరిశ్రమలతో భాగస్వామ్యం.. ఉపాధికి కొత్త అవకాశాలు**

ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ప్రముఖ సంస్థలైన ఐబిఎం మరియు హెటెరో ఫార్మాస్యూటికల్స్తో భాగస్వామ్య ఒప్పందాలు కుదిరాయి. ఈ భాగస్వామ్యాల ద్వారా విద్యార్థులకు డిజిటల్ నైపుణ్యాలు, పరిశ్రమ గుర్తింపు పొందిన సర్టిఫికేషన్లు, ఇంటర్న్‌షిప్‌లు, అప్రెంటిస్‌షిప్‌లు, క్యాంపస్ నియామక అవకాశాలు అందుతున్నాయి. హెటెరో సంస్థ 300 మందికిపైగా ఇంటర్మీడియట్ అర్హత కలిగిన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముందుకొచ్చింది. ఇప్పటికే వివిధ పరిశ్రమల భాగస్వామ్యాల ద్వారా 2,000 మందికిపైగా విద్యార్థులకు ప్లేస్‌మెంట్లు, అప్రెంటిస్‌షిప్‌లు లభించాయి.



**– రాష్ట్రస్థాయి ఓరియంటేషన్ కార్యక్రమం**

విద్యా కార్యక్రమాల సమర్థ అమలు, కళాశాలల పరిపాలన బలోపేతం లక్ష్యంగా ఆగస్టు 3న హైదరాబాద్‌లోని టీజీబీఐఈ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో రాష్ట్రస్థాయి ఒకరోజు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాల ఇంటర్మీడియట్ విద్యాధికారులు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో సమగ్ర శిక్ష కింద మౌలిక వసతుల అభివృద్ధి, కంప్యూటర్ గదులు, గ్రంథాలయాలు, ఎకో క్లబ్‌లు, వృత్తి విద్య, ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకు అందించే సదుపాయాలు, ఆర్థిక నిర్వహణ కోసం ఎస్ఎన్ఏ–స్పర్శ పోర్టల్ వినియోగంపై శిక్షణ ఇచ్చారు. అలాగే పిఓఎస్హెచ్ చట్టం--2013పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మహిళల భద్రత, లింగ సమానత్వం, సురక్షిత విద్యా వాతావరణంపై దృష్టి సారించారు.

**– విద్యా సంస్కరణలు డిజిటల్ లెర్నింగ్‌కు ప్రాధాన్యం**

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మొదటి సంవత్సరం సిలబస్‌ను ఎన్సిఈఆర్టి ప్రమాణాలకు అనుగుణంగా రూపొందించారు. పాత అంశాలను తొలగించి ఆధునిక భావనలను చేర్చారు. విద్యార్థులకు క్యూఆర్ కోడ్‌లతో కూడిన పాఠ్యపుస్తకాలు అందుబాటులోకి తీసుకువచ్చి వీడియోలు, డిజిటల్ లెర్నింగ్ మెటీరియల్‌ను మొబైల్ ద్వారా పొందే అవకాశం కల్పించారు. ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులకు నాయకత్వం, విద్యార్థి కేంద్రిత బోధనపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు.



**– రూ.20 కోట్లకు పైగా కంప్యూటర్ గదుల అభివృద్ధి**

ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలల మౌలిక వసతుల కోసం భారీగా నిధులు విడుదల చేసింది.

40 కళాశాలల్లో ఆధునిక మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.1.90 కోట్లు

416 కళాశాలలకు క్రీడా సదుపాయాల కోసం రూ.1.04 కోట్లు

418 కళాశాలల్లో ఎకో క్లబ్‌లకు రూ.10.45 లక్షలు

కంప్యూటర్ గదుల ఏర్పాటు, అభివృద్ధికి రూ.20 కోట్లకు పైగా

కాంపోజిట్ స్కూల్ గ్రాంట్లకు రూ.2.48 కోట్లు

గ్రంథాలయాల బలోపేతానికి రూ.41.80 లక్షలు

ప్రయోగశాల సామగ్రి, ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణకు రూ.2.34 కోట్లు విడుదల చేశారు.

అదనంగా విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, పౌష్టికాహారంతో కూడిన అల్పాహారం, మధ్యాహ్న భోజనం వంటి సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయి.

**– ప్రభుత్వ కళాశాలల వైపు పెరుగుతున్న ఆదరణ**

విద్యా నాణ్యత, ఆధునిక బోధన విధానాలు, డిజిటల్ సదుపాయాలు, మెరుగైన మౌలిక వసతులు, విద్యార్థి సంక్షేమ కార్యక్రమాలు, పరిశ్రమలతో ప్రత్యక్ష అనుసంధానం వంటి చర్యలతో తెలంగాణ ప్రభుత్వ జూనియర్ కళాశాలలు నాణ్యమైన, అందుబాటు ధరలో భవిష్యత్‌కు సిద్ధం చేసే విద్యా కేంద్రాలుగా మారుతున్నాయని అధికారులు పేర్కొన్నారు. రికార్డు స్థాయి అడ్మిషన్లు ఈ మార్పుకు నిదర్శనమని తెలిపారు.

# రుద్రంగిలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌కు శంకుస్థాపన

**– తెలంగాణ యువతకు దేశ, విదేశాల్లో ఉద్యోగాలే లక్ష్యం**

**– అన్న మంత్రి జి.వివేక్ వెంకటస్వామి**

**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర యువతకు అత్యాధునిక నైపుణ్యాలను అందించి, దేశీయ, విదేశీ ఉద్యోగ అవకాశాలతో అనుసంధానం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని శక్తి (కార్మిక, ఉపాధి, శిక్షణ ఌ ఫ్యాక్టరీలు), గనులు ఌ భూగర్భశాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి తెలిపారు. శిక్షణ పూర్తి చేసిన తర్వాత ఉద్యోగాల కోసం యువత తిరగాల్సిన అవసరం లేకుండా, శిక్షణ నుంచి ఉద్యోగ నియామకం వరకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ఆయన స్పష్టం చేశారు.మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలోని రుద్రంగిలో నిర్మించనున్న అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ భవనానికి మంత్రి శంకుస్థాపన చేసి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.మంత్రి మాట్లాడుతూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, రోబోటిక్స్, డ్రోన్స్ వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో ఉద్యోగాల అవసరం వేగంగా పెరుగుతోందని చెప్పారు. ఈ మార్పులకు అనుగుణంగా రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 120 అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి అత్యాధునిక కోర్సులను అందుబాటులోకి తీసుకువస్తున్నామని వెల్లడించారు.

వ్యవసాయ రంగంలో సాంకేతికతకు పెరుగుతున్న ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని, రుద్రంగి ఏటీసీలో వ్యవసాయ ఆధారిత అధునాతన సాంకేతిక కోర్సును ప్రవేశపెట్టే అవకాశాలను పరిశీలించాలని ఉపాధి, శిక్షణ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీకి మంత్రి ఆదేశించారు. ఈ కోర్సు రూపకల్పనలో ఇక్రిశాట్ తో సంప్రదింపులు జరపాలని సూచించారు.ఐటీఐలు, ఏటీసీల్లో చదివే విద్యార్థులకు నెలకు రూ.2,000 స్టైపెండ్ అందజేస్తున్నామని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువులు మధ్యలో ఆగిపోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. శిక్షణ ఇవ్వడమే కాకుండా ప్రతి విద్యార్థికి ఉద్యోగం వచ్చే వరకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో ఐటీఐలను నిర్లక్ష్యం చేశారని, మౌలిక వసతులు, శిక్షణా



సదుపాయాల అభివృద్ధిపై దృష్టి పెట్టలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని ఆధునిక అవసరాలకు అనుగుణంగా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అభివృద్ధి చేస్తోందన్నారు.

విదేశీ ఉపాధి అవకాశాలపై మంత్రి మాట్లాడుతూ, టామ్‌కామ్ ద్వారా జర్మనీ, జపాన్ తదితర దేశాల్లో నర్సులు, ఎలక్ట్రీషియన్లు, కేర్‌గివర్లు, ఇతర నైపుణ్యం కలిగిన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు.రుద్రంగి ప్రాంతానికి చెందిన 100 మంది అర్హులైన యువతను గుర్తిస్తే, అక్కడికే జర్మన్ భాషా శిక్షకుడిని పంపించి శిక్షణ అందించి, అనంతరం టామ్‌కామ్ ద్వారా జర్మనీలో ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించారు. వచ్చే వారంలోనే విదేశీ ఉపాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

మందమర్రిలో ఇప్పటికే 100 మంది అభ్యర్థులకు జర్మన్ భాషా శిక్షణ కొనసాగుతోందని తెలిపారు. భాషా నైపుణ్యం కలిగిన యువతకు జర్మనీ, జపాన్‌లో నెలకు రూ.2 లక్షలకు పైగా వేతనం లభించే అవకాశాలు ఉన్నాయని చెప్పారు.

ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై విమర్శలు చేసిన మంత్రి, ప్రాణహిత--చెవెళ్ల ప్రాజెక్టును కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుగా మార్చడం వల్ల భారీ ఆర్థిక భారం రాష్ట్రంపై పడిందని ఆరోపించారు. భారీ విద్యుత్ వినియోగం కారణంగా వేల కోట్ల రూపాయల అదనపు వ్యయం ప్రజలపై పడుతోందని పేర్కొన్నారు.వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని మంత్రి




ప్రశంసించారు. సీఎం ఎ. రేవంత్ రెడ్డి ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వ విప్‌గా అవకాశం కల్పించారని, భవిష్యత్తులో మరింత ఉన్నత బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.వేములవాడ నియోజకవర్గంలో రూ.200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని, పేదలకు విద్య, వైద్యం భారం కాకుండా ప్రభుత్వ చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల పథకం, సన్నబియ్యం పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలను మంత్రి వివరించారు.ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన నైపుణ్యాభివృద్ధి సమావేశంలో తెలంగాణ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ మోడల్ కేంద్ర ప్రభుత్వ ప్రశంసలు అందుకుందని, దేశవ్యాప్తంగా కొత్త నైపుణ్య కోర్సుల రూపకల్పన కోసం ఏర్పాటైన ప్రత్యేక కమిటీలో తనకు బాధ్యతలు అప్పగించారని తెలిపారు.అలాగే పిఎం సేతు పథకం కింద తెలంగాణకు మూడు స్కిల్ క్లస్టర్లు లభించడం రాష్ట్రానికి గర్వకారణమని, ప్రతి క్లస్టర్‌కు సుమారు రూ.200 కోట్ల నిధులు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమా కె. అగర్వాల్, డీఈటీ టామ్‌కామ్ డైరెక్టర్ కాంతి వెస్లీ, పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ 2026 నామినేషన్

**– గడువు ఆగస్టు 15 వరకు పొడిగింపు**

**ఆదాబ్ సైబరాబాద్, న్యూ ఢిల్లీ :** సమాజంపై సానుకూల ప్రభావం చూపుతూ విశేష ప్రతిభ కనబరిచిన బాలలకు అందించే దేశ అత్యున్నత పౌర పురస్కారాల్లో ఒకటైన ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ --2026 కోసం కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ నామినేషన్లను ఆహ్వానించింది. నామినేషన్ల సమర్పణకు చివరి తేదీని 2026 ఆగస్టు 15 వరకు పొడిగించినట్లు వెల్లడించింది.ఈ పురస్కారాలు పిల్లల్లోని ప్రతిభ, ధైర్యసాహసాలు, సామాజిక బాధ్యత, సృజనాత్మకతను గుర్తించి ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం ప్రదానం చేస్తారు. సాహసం, సామాజిక సేవ, పర్యావరణ పరిరక్షణ, క్రీడలు, కళలు--సంస్కృతి, శాస్త్ర--సాంకేతిక రంగం అనే ఆరు విభాగాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన పిల్లలను ఎంపిక చేస్తారు.2026 జూలై 31 నాటికి 5 సంవత్సరాలు పూర్తై, 18 ఏళ్లలోపు వయస్సు ఉన్న భారతీయ పిల్లలు ఈ పురస్కారానికి అర్హులు. నామినేషన్‌కు ముందు రెండేళ్లలో చేసిన విశేష సేవలు, సాధనలు లేదా సాహసాలను పరిగణనలోకి తీసుకుంటారు.

వ్యక్తులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు, పిల్లలు స్వయంగా, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు, పార్లమెంట్ సభ్యులు, జిల్లా కలెక్టర్లు, ఇతర అర్హత కలిగిన సంస్థలు నామినేషన్లను సమర్పించవచ్చు.




ఎంపికైన ప్రతి విజేతకు పతకం, ధ్రువీకరణ పత్రం, ప్రశంసా పత్రం అందజేస్తారు. ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ కమిటీ సిఫార్సుల మేరకు గరిష్ఠంగా 25 మంది పిల్లలను ఎంపిక చేస్తారు.విజేతలను 2026 డిసెంబర్ 26న 'వీర్ బాల్ దివస్' సందర్భంగా ప్రకటించనుండగా, అనంతరం న్యూఢిల్లీలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో భారత రాష్ట్రపతి చేతుల మీదుగా పురస్కారాలు అందజేయబడతాయి.అర్హత కలిగిన అభ్యర్థులు, సంస్థలు రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ ద్వారా 2026 ఆగస్టు 15లోపు ఆన్‌లైన్‌లో నామినేషన్లు సమర్పించవచ్చు.

## సిఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు :- సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కాడే మహేష్ కురుమ

**ఆదాబ్ సైబరాబాద్,మేడ్చల్:** సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించి రాజకీయ లబ్ధి కోసం కేటీఆర్ మాట్లాడటం సరికాదని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కాడే మహేష్ కురుమ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఇంజనీరింగ్ విద్యార్థుల గురించి నిండు సభలో మీ నాన్న కేసీఆర్ మాట్లాడింది మర్చిపోయావా కేటీఆర్ 370 ఇంజనీరింగ్ విద్యాసంస్థలు అవసరమా అన్నది కేసీఆర్ గారు కాదా ఇంజనీరింగ్ స్టూడెంట్స్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు దరఖాస్తు పెట్టుకుంటున్నారు అని అవహేళన చేసింది కేసీఆర్ కాదా ఇంజినీరింగ్ వ్యవస్థ,విద్యార్థులపై చేసిన వ్యాఖ్యలను ముందుగా గుర్తు చేసుకోవాలి. యువతను, విద్యార్థులను మోసం చేసింది గత బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రజాపాలనలో ఇప్పటికే దాదాపు 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడంతో పాటు,స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా ప్రైవేట్



రంగంలోనూ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిదేనని సంగ్రామ సభలు,ప్రెస్‌మీట్లు పేరుతో యువతను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను కేటీఆర్ మానుకోవాలి.మీరు ఇలాగే చేస్తే ప్రజలు మరోసారి మీకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరిస్తున్నామని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కాడే మహేష్ కురుమ తెలియజేసారు.

## ఎల్లంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ మైనారిటీ విభాగం అధ్యక్షుడిగా రాజా బొల్లారం పాషా నియామకం

**ఆదాబ్ సైబరాబాద్,మేడ్చల్:** ఎల్లంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ మైనారిటీ విభాగం అధ్యక్షుడిగా రాజ బొల్లారం మహమ్మద్ పాషా మియా ను నియమించినట్లు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ మైనారిటీ విభాగం చైర్మన్ ఎం డి. ఖజామొయినుద్దీన్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం నియామక పత్రాన్ని ఆయన అందజేశారు.టీపీసీసీ మైనారిటీ విభాగం చైర్మన్ మహమ్మద్ ఇర్ఫాన్ అలీ, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ విభాగం చైర్మన్ మీర్జా అజీజుల్లా బేగ్ ఆమోదంతో ఈ నియామకం జరిగినట్లు తెలిపారు.

ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగాన్ని మరింత బలోపేతం



చేయడంతో పాటు పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రాజా బొల్లారం పాషా సమర్థవంతంగా పనిచేస్తారని ఎండి. ఖజామొయినుద్దీన్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు చేపట్టిన రాజబొల్లారం పాషాకు పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.


## కొంపల్లి క్రోమా వద్ద కొత్తగా ఏర్పాటు చేసిన యు-టర్న్‌ను పరిశీలించిన మేడ్చల్ జోన్ ట్రాఫిక్ డీసీపీ

**ఆదాబ్ సైబరాబాద్,మేడ్చల్:** కొంపల్లి ప్రధాన రహదారిపై ట్రాఫిక్ రద్దీని తగ్గించి, వాహనాల రాకపోకలను మరింత సురక్షితంగా, సాఫీగా నిర్వహించేందుకు కొత్తగా ఏర్పాటు చేసిన క్రోమా షోరూమ్ సమీపంలోని యు–టర్న్‌ను మేడ్చల్ జోన్ ట్రాఫిక్ డీసీపీ శ్రీమతి శేషాద్రిణి రెడ్డి, ఐపీఎస్ నేడు మధ్యాహ్నం ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా యు–టర్న్ వద్ద వాహనాల రాకపోకలు, తిరిగే విధానం నిశితంగా పరిశీలించిన డీసీపీ, ప్రధాన రహదారిపై వాహనాల ప్రవాహానికి ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు అవసరమైన పలు కీలక సూచనలు అధికారులకు చేశారు. ట్రాఫిక్ నిర్వహణను మరింత మెరుగుపరచేందుకు అవసరమైన మార్పులు చేపట్టాలని ఆదేశించారు.వాహనదారులకు సురక్షితమైన, వేగవంతమైన ప్రయాణాన్ని అందించడంతో పాటు ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు సైబరాబాద్




ట్రాఫిక్ పోలీసులు నిరంతరం చర్యలు చేపడుతున్నట్లు డీసీపీ శేషాద్రిణి రెడ్డి తెలిపారు.

## సోమారం 9వ వార్డు కౌన్సిలర్ కార్యాలయంలో అనధికార జోక్యంపై ఫిర్యాదు




**ఆదాబ్ సైబరాబాద్ ,మేడ్చల్:** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని సోమారం గ్రామం 9వ వార్డు కౌన్సిలర్ కార్యాలయంలో అనధికార జోక్యం జరిగిందని ఆరోపిస్తూ జిల్లా అధి కారులకు కురాకుల శ్యామ్ ఫిర్యాదు చేశారు.ఆగస్టు 3న ఉదయం సుమారు 11:55 గంటలకు కౌన్సిలర్ రజిత రాజేంద్ర నాయక్ భర్తకు ఎలాంటి ప్రజాప్రతినిధి హోదా లేదా అధికారిక అధికారాలు లేకపోయినా, కౌన్సిలర్ అధికారిక కుర్చీలో కూర్చొని ప్రజలను కలుస్తూ ప్రజా వ్యవహారాల్లో జోక్యం చేసుకున్నట్లు పేర్కొన్నారు. దీనికి సంబంధించిన ఫోటోను కూడా ఫిర్యాదుతో పాటు సమర్పించినట్లు తెలిపారు.

అధికారిక హోదా లేని వ్యక్తులు ప్రజాప్రతినిధుల విధుల్లో జోక్యం చేసుకోవడం మున్సిపల్ పరిపాలనపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తుందని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. ఈ ఘటనపై సమగ్ర, నిష్పాక్షిక విచారణ నిర్వహించి, ఆరోపణలు నిజమని తేలితే తెలంగాణ మున్సిపాలిటీస్ చట్టం మరియు ఇతర వర్తించే నిబంధనల ప్రకారం సంబంధిత వారిపై తగిన పరిపాలనా, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అలాగే, విచారణ పూర్తయ్యే వరకు అధికారిక హోదా లేని వ్యక్తులు మున్సిపల్ కార్యాలయాల్లో లేదా ప్రజాప్రతినిధుల అధికారిక విధుల్లో జోక్యం చేసుకోకుండా తక్షణ ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

# మేడ్చల్‌లో పోచమ్మ బోనాల ఏర్పాట్లు ముమ్మరం
## రోడ్డు పనులను పరిశీలించిన రాఘవేంద్ర గౌడ్



**ఆదాబ్ సైబరాబాద్,మేడ్చల్:** మేడ్చల్ పట్టణంలోని 297వ డివిజన్‌లో గురువారం జరగనున్న పోచమ్మ బోనాల ఉత్సవాల నేపథ్యంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను ఆర్.ఆర్. ఫౌండేషన్ అధినేత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రామన్నగారి రాఘవేందర్ గౌడ్ మంగళవారం పరిశీలించారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ బోనాల ఉత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున రవాణాకు ఎలాంటి అంతరాయం కలగకుండా రోడ్డు పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనిచేసి గురువారం ఉదయానికల్లా అన్ని పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని ఆదేశించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను 297వ డివిజన్ ప్రజలు భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆర్.ఆర్. ఫౌండేషన్ ప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# సూపర్వైజర్ జక్కుల నాగ సత్యవతి ఆధ్వర్యంలో, మధిర ప్రాజెక్టు
## మడుపల్లిలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు




**ఆదాబ్ సైబరాబాద్,ఖమ్మం/మధిర :** మధిర ప్రాజెక్టు సెక్టార్ 2 మడుపల్లి అంగన్వాడి సెంటర్ లో సెక్టార్ సూపర్వైజర్ జక్కుల నాగ సత్యవతి ఆధ్వర్యంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీడీపీఓ కృష్ణ శ్రీ పాల్గొని మాట్లాడుతూ, తల్లిపాలు సంపూర్ణ ఆరోగ్యంతో పాటు, శిశువుకు రోగ నిరోధక శక్తిని పెంచుతాయని తల్లిపాలు తప్పక బిడ్డకు పట్టించాలని తెలియజేశారు. డబ్బా పాలు పట్టించటం వలన శిశువు ఎదుగుదలతో పాటు భవిష్యత్తులో అనారోగ్య సమస్యలు ఎదుర్కోవలసి వస్తుందని తెలిపారు. అనంతరం వార్డ్ కౌన్సిలర్ నర్సిరెడ్డి మాట్లాడుతూ, నవజాతి శిశువులకు తల్లిపాలు శ్రేష్టమన్నారు. తల్లి బిడ్డల శ్రేయస్సుకు తల్లిపాలు వినియోగం ఎంతో అవసరమని వివరించారు. అనంతరం డాక్టర్ పృధ్వి మాట్లాడుతూ, పుట్టిన బిడ్డకు మొదటి గంటలోనే తల్లిపాలు పట్టించాలన్నారు. మొదటి ఆరు నెలలు తల్లిపాలు శ్రేష్టమన్నారు. డబ్బా పాలు వద్దు - తల్లి పాలు ముద్దు అనే నినాదంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. గర్భిణీలకు, బాలింతలకు, తల్లిపాలపై అవగాహన కల్పించారు. అనంతరం పిల్లలకు అన్నప్రాసన, మరియు గర్భిణీలకు, శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్స్ లక్ష్మీ తులసి, సునీత, డాక్టర్ సుష్మ, వెంకటేశ్వరరావు, వెంకటలక్ష్మి, సితారా, అంగన్వాడీ టీచర్స్ లక్ష్మి, రాధామాణిక్యం, శివకుమారి, మేరీ కుమారి, ఆయాలు విజయ, మరియు బాలింతలు, గర్భిణీలు, తల్లిదండ్రుల పిల్లలు పాల్గొన్నారు.ం

# డీసీఆర్‌బీ పై ఎస్పీ స్నేహ మెహ్రా ఆకస్మిక తనిఖీ

**- రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసులపై సమగ్ర సమీక్ష**
**- ఖచ్చితత్వం, పారదర్శకత, సాంకేతిక వినియోగంపై అధికారులకు కీలక ఆదేశాలు**



**ఆదాబ్ సైబరాబాద్ వికారాబాద్ జిల్లా :** వికారాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలోని జిల్లా క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (డీసీఆర్‌బీ) కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కేసుల రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసుల స్థితి, నేర గణాంకాల నమోదు, సీసీటీఎన్ఎస్ లో కేసుల నమోదు విధానం, రికార్డుల భద్రత, డిజిటల్ డేటా సంరక్షణతో పాటు కార్యాలయ పరిపాలనకు సంబంధించిన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ నిర్వహించాలని, పెండింగ్‌లో ఉన్న అన్ని అంశాలను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఎస్పీ ఆదేశించారు. కేసుల దర్యాప్తుకు అవసరమైన సమాచారాన్ని సకాలంలో అందుబాటులో ఉంచేందుకు సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. ప్రజలకు మరింత మెరుగైన పోలీసు సేవలు అందించాలంటే రికార్డుల నిర్వహణలో ఖచ్చితత్వం, పారదర్శకత, సమయపాలనకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఎస్పీ స్నేహ మెహ్రా స్పష్టం చేశారు. ఈ తనిఖీలో డీసీఆర్‌బీ డీఎస్పీ జానయ్య, డీఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ నాగార్జున, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 80 కిలోల గంజాయి స్వాధీనం.. ముగ్గురు యువకుల అరెస్ట్
## ఒడిశా నుంచి బీదర్‌కు అక్రమ రవాణా గుట్టురట్టు



**ఆదాబ్ సైబరాబాద్, శంకర్ పల్లి :-** శంకర్ పల్లి పోలీసులకు అందిన పక్కా సమాచారంతో చేపట్టిన తనిఖీల్లో భారీగా గంజాయిని స్వాధీనం చేసుకుని ముగ్గురు యువకులను అరెస్ట్ చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఆగస్టు 3న గంజాయి అక్రమ రవాణా జరుగుతోందన్న విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే పైపులైన్ రోడ్డులో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్న సంచులను పరిశీలించగా మొత్తం 80 కిలోల గంజాయి లభ్యమైంది. దీంతో గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్ట్ చేశారు. అరెస్టు అయిన వారిలో కామారెడ్డి జిల్లా పిట్లం ప్రాంతానికి చెందిన ఎం. శ్రీనివాస్ (21), ఎం. శ్రీనివాస్ (26), జే. కిరణ్ (22) ఉన్నారు. ప్రాథమిక విచారణలో నిందితులు ఒడిశా రాష్ట్రంలోని చిత్రకొండ ప్రాంతం నుంచి కిలోకు సుమారు రూ.6 వేల చొప్పున గంజాయిని కొనుగోలు చేసి, కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ ప్రాంతంలో కిలోకు రూ.20 వేల చొప్పున విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. తక్కువ ధరకు కొనుగోలు చేసి అధిక ధరకు విక్రయిస్తూ అక్రమంగా భారీ లాభాలు ఆర్జిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ సమాచారంతో పోలీసులు గంజాయి రవాణా మార్గాలు, దీనికి సహకరిస్తున్న ఇతర వ్యక్తులు, ముఠా సభ్యుల పాత్రపై కూడా దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ అక్రమ రవాణా వెనుక మరెవరైనా ఉన్నారా అనే కోణంలో విచారణ కొనసాగుతోంది. ఈ ఆపరేషన్‌ను ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రుద్వీర్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ సురేష్ మరియు పోలీసు బృందం విజయవంతంగా నిర్వహించింది. నిందితులను కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం వారిని రిమాండ్‌కు తరలించింది. కేసుకు సంబంధించి మరిన్ని వివరాలను సేకరిస్తూ దర్యాప్తును పోలీసులు కొనసాగిస్తున్నారు.

# సైబర్ నేరాలపై వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఉక్కుపాదం

**- జిల్లా వ్యాప్తంగా 'సైబర్ జాగృక్త దివాస్' అవగాహన కార్యక్రమాలు**
**- అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో విస్తృత ప్రచారం**
**- ఓటీపీలు, బ్యాంకు వివరాలు, అనుమానాస్పద లింకుల విషయంలో అప్రమత్తంగా ఉండాలి**
**- 1930 హెల్ప్‌లైన్‌కు వెంటనే ఫిర్యాదు చేయాలని సూచన**



**ఆదాబ్ సైబరాబాద్, వికారాబాద్ జిల్లా:** కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రతి నెల మొదటి బుధవారం నిర్వహించే 'సైబర్ జాగృక్త దివాస్' కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రజలకు సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పోలీసులు పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీలు, మార్కెట్ ప్రాంతాలు, అలాగే ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే ప్రదేశాల్లో సైబర్ భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ.. తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, వీడియో కాల్స్, సందేశాలు, లింకులు, ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు లేదా ఇతర వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ పంచుకోవద్దని ప్రజలను హెచ్చరించారు. సోషల్ మీడియాలో వచ్చే నకిలీ ప్రకటనలు, అధిక లాభాల పేరుతో పెట్టుబడి ఆఫర్లు, పార్ట్‌టైమ్ ఉద్యోగాల పేరుతో జరుగుతున్న మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకుండా, అధికారిక వెబ్‌సైట్లు మరియు యాప్‌లను మాత్రమే వినియోగించాలని సూచించిన ఎస్పీ, సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయడం లేదా జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయడం ద్వారా త్వరితగతిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. సైబర్ నేరాల నివారణలో ప్రజల అప్రమత్తతే అత్యంత ప్రభావవంతమైన ఆయుధమని పేర్కొన్న ఎస్పీ, ప్రతి ఒక్కరూ డిజిటల్ లావాదేవీలు నిర్వహించే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించడంతో పాటు, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులకు కూడా సైబర్ భద్రతపై అవగాహన కల్పించి సురక్షిత డిజిటల్ సమాజ నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకున్న రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క

**- గుడి ప్రాంగణంలో ఉన్న పెండింగ్ పనులన్నీ త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు**




**ఆదాబ్ సైబరాబాద్,ములుగు:** రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క ఆదివాసి సంప్రదాయాల ప్రకారంగా డోలు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికిన సమ్మక్క - సారలమ్మ పూజారులు , దేవాదాయ శాఖ అధికారులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు

మే దారంలో బొజ్జ సంధ్య రెడ్డి ఆద్వర్యంలో మదర్ ఎడ్యుకేషనల్ ౘ రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ ద్వారా మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్కనిరుద్యోగ మహిళలకు , గ్రామీణ యువతకు స్వయం ఉపాధి హామీ

తాడ్వాయి మండలం , మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల సన్నిధిలో సమ్మక్క తల్లి భవనంలో మహిళలకు మదర్ ౘ ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్ మెంట్ పౌండేషన్ సొసైటీ వ్యవస్థాపకులు బొజ్జ సంధ్యా రెడ్డి , స్థానిక సర్పంచ్ పీరీల భారతి –వెంకన్న ఆద్వర్యంలో కుట్టుమిషన్ల ట్రైనింగ్ సెంటర్ ను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క మాట్లాడుతూ 45 రోజుల ఈశిక్షణ పూర్తి చేసిన ప్రతీ ఒక్కరికీ సర్టిఫికెట్ అందజేస్తారని అన్నారు మహిళలు నైపుణ్యం సాధించి ఆర్థికంగా స్వావలంబన సాధించాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని కొనియాడారు మేడారం మరియు చుట్టుపక్కల గ్రామాల మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో ట్రైనింగ్ సెంటర్ ను ప్రారంభించాం అని అన్నారు , మహిళలు ప్రతీ ఒక్కరు మహిళా సంఘాలలో చేరాలని కోరారు ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి సమ్మక్క సారలమ్మ పూజారుల సంఘం అధ్యక్షులు సిద్దబోయిన జగ్గారావు , ములుగు జిల్లా సీనియర్ నాయకులు ఎర్రబెల్లి మనోజ్ కుమార్ , స్థానిక సర్పంచ్ పీరీల భారతి – వెంకన్న , తాడ్వాయి మండల అధ్యక్షులు మంకిడి నరసింహ స్వామి , మాజీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్ , ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ మట్టేవాడ తిరుపతి , మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర రావు , వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్ర కోల తిరుపతి , సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్ , మేడారం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ అరెమ్ లచ్చు పటేల్ , జిల్లా ప్రధాన కార్యదర్శి జాలపు అనంత రెడ్డి , జిల్లా కార్యదర్శి ఇర్ప సునీల్ , మాజీ ఎంపీటీసీ బత్తిని రాజు గౌడ్ , సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య , మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు గొంది సరిత , సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గడ్డం నాగ భూషణం , సర్పంచులు మంకిడి శ్రీలత – ప్రశాంత్ , తోలెం కృష్ణ , యాప కళా మోహన్ రావు , ఉపసర్పంచులు ఆలకుంట వనిత – కృష్ణ , కాక రంజిత్ , కట్కూరి భాస్కర్ రెడ్డి , మేడారం గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రానా రమేష్ , బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎండీ ముజఫర్ , ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మంకిడి ప్రశాంత్ , జిల్లా నాయకులు తాండాల శ్రీను , ఎస్సీ సెల్ మండల మాజీ అధ్యక్షులు వావిలాల రాంబాబు , మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దుబాసి సుధాకర్ , అభ్యుదయ యువజన సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన బోజారావు , గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్




, రాపోలు సంజీవ రెడ్డి , మండల నాయకులు మడకం శోభన్ , కల్వల సమ్మయ్య , ఆలేటి జైపాల్ రెడ్డి , అనుమాండ్ల రాజీ రెడ్డి , మొక్క దుర్గయ్య , యానాల సిద్ధి రెడ్డి , బొమ్మగాని గణేష్ , గండికోట నారాయణ , ఎనగంటి నరేష్ , పురుషోత్తం నరసింగరావు , పురుషోత్తం స్వామీ , ఎనగంటి సంజయ్ , ఎండీ ఆదిల్ , గండికోట సాగర్ , వార్డ్ మెంబర్ సభ్యులు , మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు , సీనియర్ నాయకులు , కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కానిస్టేబుల్ ఉద్యోగాలలో ఆదివాసీలకు జరిగే అన్యాయం

**- 75% వాటపై ప్రభుత్వంలో చర్చించి న్యాయం చేయాలని రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్కకి వినతి పత్రం**
**- పోలీసు శాఖకు మావిన్నపం పరిగణలోకి తీసుకోక పోతే**
**- పోరాటం తప్పదు తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు**
**డా.అరుణ్ కుమార్-శాఖ రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి**



**ఆదాబ్ సైబరాబాద్,ములుగు:** ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారంలో సమ్మక్క ఆది వాసి భవన్ యందు రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్కకి పోలీసు రిక్రూట్మెంట్ లో 75% షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాల భర్తీ ప్రక్రియపై వినతి పత్రం అందచేసి స్పష్టంగా వివరించడం జరిగింది. తెలంగాణ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు పూర్తిగా భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ఉల్లంఘన జరిగింది తెలంగాణ స్టేట్ పోలీస్ డిపార్ట్ మెంట్ సర్వీస్ రూల్స్ గెజిట్ నోటిఫికేషన్ తేదీ:10/05/2018 లో పేజీ నెంబర్ 3, 2 క్లాసు (అ) లో స్పష్టంగా షెడ్యూల్ ఏరియాకి 75% స్పష్టంగా పేర్కొన్నారు కానీ పోలీసు శాఖ తమ డిపార్ట్మెంట్ గెజిట్ ను కూడ పక్కన పెట్టింది అని అన్నారు. 11/07/2019 ప్రకారం చీశీ 5 సీరియల్ నెంబర్ 9లో స్పష్టంగా పేర్కొన బడి ఉంది. ప్రకారం 75% షెడ్యూల్ ఏరియా అభ్యర్థులకు కేటాయించాల్సి ఉంది. +లా 24 ప్రకారం ఐటిడిఎ లో డ్రిస్టిక్ లెవెల్ స్క్రూటీనీ కమిటీ ఏజెన్సీ సర్టిఫికెట్ విచారణ నిర్ధారణ అయిన తరువాతనే ఉద్యోగం ఇవ్వాలి కాని వీటి ప్రకారం గతంలో జారీ చేసిన నోటిఫికేషన్ లు మరియు 2015/2018 మరియు 2022లో కూడ ఈ నిబంధనల ప్రకారం ఇచ్చారు మాకు న్యాయం జరిగింది. కానీ పోలిస్ శాఖ జనరల్ జీవోల ప్రకారం నోటిఫికేషన్ ఇవ్వటం వలన 5వ షెడ్యూల్ ప్రాంత ఏజెన్సీ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిధులతో చర్చించి న్యాయం చేయాలని కోరటం జరిగింది

ఈ కార్య కార్య క్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా.అరుణ్ కుమార్ -శాఖ రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు వటం సుభద్ర-శాఖ రాష్ట్ర కార్యదర్శి సిద్ధబోయిన కార్తీక్ గోంది రాకేష్ లు పాల్గొన్నారు కొప్పుల రవిఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు

# పరారీలో ఉన్న అంతర్జాతీయ నేరస్థులను భారత్‌కు రప్పింపుకు కేంద్రం కసరత్తు.!

**- విదేశాల్లో ఉన్న ఉగ్రవాదులు, వారి నిధుల నెట్‌వర్క్‌లు**
**- సహాయక వ్యవస్థలపై కూడా చర్యలు**
**- 2019 నుంచి 2026 వరకు 36 దేశాల నుంచి 274 మంది గుర్తించిన భారత్‌పోల్**




**ఆదాబ్ సైబరాబాద్, న్యూఢిల్లీ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో 2019 నుంచి 2026 మధ్యకాలంలో ప్రపంచంలోని 36 దేశాల నుంచి 274 మంది పరారీలో ఉన్న నేరస్థులను భారత్‌కు అప్పగింపజేయడంలో కేంద్ర ప్రభుత్వం విజయవంతమైంది. పరారీలో ఉన్న ఆర్థిక నేరస్థులపై కఠిన చర్యలు తీసుకునేందుకు 2018లో ఫ్యూజిటివ్ ఎకనామిక్ ఆఫెండర్స్ చట్టం తీసుకురాగా, అనంతరం నిఘా ఆధారిత, సాంకేతికతతో కూడిన సమగ్ర వ్యవస్థను ఏర్పాటు చేసి నేరస్థుల అప్పగింత ప్రక్రియను వేగవంతం చేసింది.

**- గతంలో నత్తనడక.. ఇప్పుడు మిషన్ మోడ్**

2014కు ముందు భారత్‌కు కేవలం 37 దేశాలతో మాత్రమే అప్పగింత ఒప్పందాలు ఉండేవి. ఆర్థిక నేరస్థులపై ప్రత్యేక చట్టం లేకపోవడం, పత్రాల లోపాలు, న్యాయపరమైన అడ్డంకులు, శాఖల మధ్య సమన్వయ లోపం వల్ల 2004--2013 మధ్య సగటున సంవత్సరానికి కేవలం నలుగురు నేరస్థులను మాత్రమే భారత్‌కు రప్పించగలిగారు. అదే సమయంలో 110 అప్పగింత అభ్యర్థనలు పెండింగ్‌లో ఉండేవి.

**- జాతీయ ప్రాధాన్యంగా పరారీలో ఉన్న నేరస్థుల అప్పగింత**

ప్రస్తుత ప్రభుత్వం పరారీలో ఉన్న నేరస్థులను తిరిగి భారత్‌కు తీసుకురావడాన్ని జాతీయ ప్రాధాన్య అంశంగా పరిగణించి, ప్రపంచ దేశాలతో సమన్వయం, దౌత్యపరమైన చర్చలు, సమాచార సాంకేతిక వినియోగం అనే మూడు కీలక వ్యూహాలతో ముందుకు సాగుతోంది.

**- చట్టాలకు మరింత బలం**

2019లో ఎన్ఐఏ (సవరణ) చట్టం, యూఏపీఏ (సవరణ) చట్టం అమలులోకి రావడంతో విదేశాల్లో ఉన్న ఉగ్రవాదులు, వారి నిధుల నెట్‌వర్క్‌లు, సహాయక వ్యవస్థలపై కూడా చర్యల పరిధి విస్తరించింది. 2024లో అమలులోకి వచ్చిన కొత్త క్రిమినల్ చట్టాల్లోని భారతీయ నాగరిక సురక్షా సంహిత సెక్షన్లు 355, 356 ద్వారా పరారీలో ఉన్న నిందితులపై వారి గైర్హాజరీలోనే విచారణ నిర్వహించే అవకాశం కల్పించారు.

**- భారత్‌పోల్ తో వేగవంతమైన సమాచార మార్పిడి**

2025 జనవరిలో ప్రారంభించిన భారత్‌పోల్ వేదిక ద్వారా సీబీఐ, రాష్ట్ర పోలీసు శాఖలు, కేంద్ర దర్యాప్తు సంస్థలను ఒకే డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌పై అనుసంధానించారు. ప్రస్తుతం 1,400కుపైగా రాష్ట్ర, కేంద్ర సంస్థలు ఈ వ్యవస్థతో అనుసంధానమయ్యాయి. దీంతో అంతర్జాతీయ సమాచార మార్పిడి గణనీయంగా వేగవంతమై, అనేక కేసుల్లో 3 నుంచి 10 రోజుల్లోనే సమాచారం అందుబాటులోకి వస్తోంది.

**- రూ.17,874 కోట్ల ఆస్తులు జప్తు**

2019 నుంచి 2026 వరకు పరారీలో ఉన్న నేరస్థులకు చెందిన రూ.17,874 కోట్ల విలువైన ఆస్తులను మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేంద్ర ప్రభుత్వం జప్తు చేసింది. అంతర్జాతీయ స్థాయిలో నేరస్థుల ఆచూకీని గుర్తించి త్వరగా పట్టుకునేందుకు సీబీఐ ప్రత్యేక గ్లోబల్ ఆపరేషన్స్ సెంటర్ను ఏర్పాటు చేసింది. ఇంటర్‌పోల్‌తో ప్రత్యక్ష సమన్వయం, ప్రతి రాష్ట్రంలో ఇంటర్‌పోల్ సంప్రదింపు అధికారుల నియామకం ద్వారా పరారీలో ఉన్న నేరస్థులపై చర్యలు మరింత సమర్థవంతంగా కొనసాగుతున్నాయి.

## తుంగతుర్తి కాంగ్రెస్‌పై జగ్గారెడ్డి నివేదిక

- ఏడు పేజీల నివేదికను పీసీసీకి సమర్పణ
- వర్గపోరుపై క్షేత్రస్థాయిలో పది రోజుల పరిశీలన
- ఎమ్మెల్యేనే నియోజకవర్గానికి తొలి నాయకుడని వ్యాఖ్య
- ఉమ్మడి నల్లగొండ నేతల పాత్రపై ప్రస్తావన



హైదరాబాద్, ఆగస్టు 4 : సూర్యాపేట జిల్లా తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలు, వర్గపోరుపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, పార్టీ పరిశీలకుడు జగ్గారెడ్డి తన సమగ్ర నివేదికను సిద్ధం చేసి పీసీసీ అధ్య క్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌కు అందజేశారు. మొత్తం ఏడు పేజీలతో రూపొందించిన ఈ నివే దికను సీల్డ్ కవర్‌లో సమర్పించినట్లు తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలపై గత పది రోజులుగా క్షేత్రస్థాయిలో పర్యటించి ఇరువర్గాల నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్ర తిని ధుల అభిప్రాయాలను సేకరించినట్లు జగ్గారెడ్డి వెల్లడించారు. అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించిన అనంతరం వాస్తవ పరిస్థితులను నివేదికలో పొందుపరిచినట్లు చెప్పారు.

నివేదిక రూపొందించే క్రమంలో వర్గ విభేదాలకు దారితీసిన కారణాలు, పార్టీ శ్రేణుల అభిప్రాయాలు, స్థానిక పరిస్థితులను క్షుణ్ణంగా అధ్యయనం చేసినట్లు తెలిపారు. పార్టీ బలోపే తానికి అవసరమైన సూచనలు కూడా నివేది కలో పొందుపరిచినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ, ఏ నియో జకవర్గంలోనైనా స్థానిక ఎమ్మెల్యేనే తొలి నాయకుడని, ఆ తర్వాతే ఎంపీ, మంత్రులకు ప్రాధాన్యత ఉంటుందని వ్యాఖ్యానించారు. అనం తరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడి పాత్ర ఉంటుందని పేర్కొన్నారు.

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి సంబంధించిన వివాదాలు, ఇటీవల జరిగిన పరిణామాలను కూడా నివేదికలో ప్రస్తావించినట్లు తెలిపారు. పార్టీలో సమన్వ యం, క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయ‌పడ్డారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కీలక నాయ కులుగా ఉన్నారని జగ్గారెడ్డి పేర్కొన్నారు. పార్టీ నాయకత్వం తగిన నిర్ణయాలు తీసుకుని విభేదా లను పరిష్కరించి సంస్థను మరింత బలోపేతం చేస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో రికార్డు ప్రవేశాలు

- మొదటి సంవత్సరం చేరికలు 85 వేల మార్కు దాటాయి
- ప్రభుత్వ విద్యపై పెరిగిన విద్యార్థులు, తల్లిదండ్రుల విశ్వాసం
- నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ అవకాశాలపై ప్రత్యేక దృష్టి
- మౌలిక వసతులు, డిజిటల్ విద్యకు భారీ నిధులు



హైదరాబాద్, ఆగస్టు 4 : తెలంగాణలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 2026--27 విద్యా సంవత్సరానికి రికార్డు స్థాయిలో విద్యార్థుల ప్రవేశాలు నమోదయ్యాయి. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 85,453 మంది విద్యార్థులు చేరగా, గత విద్యా సంవత్సరంతో పోలిస్తే సుమారు 14 శాతం పెరుగుదల నమోదైంది. ప్రస్తుతం మొదటి, రెండో సంవత్సరం కలిపి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మొత్తం 1,64,730 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యామండలి కార్యదర్శి అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలు పెరగడం ప్రభుత్వ విద్యా వ్యవస్థపై విద్యార్థులు, తల్లిదండ్రుల విశ్వాసానికి నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం నాణ్యమైన, సమగ్ర, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన విద్య అందించేందుకు విద్యా సంస్కరణలు, ఆధునిక మౌలిక వసతులు, డిజిటల్ బోధన, విద్యార్థి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.

పరిశ్రమలతో భాగస్వామ్యాల ద్వారా విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రముఖ సంస్థలతో కుదుర్చుకున్న ఒప్పందాల ద్వారా నైపుణ్యాభివృద్ధి, ఇంటర్న్‌షిప్‌లు, శిక్షణ, క్యాంపస్ నియామకాలకు అవకాశం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే వివిధ సంస్థల భాగస్వామ్యంతో రెండు వేలకుపైగా ఉద్యోగాలు, అప్రెంటిస్‌షిప్ అవకాశాలు లభించగా, మరో సంస్థ ద్వారా 300 మందికి పైగా ఇంటర్మీడియట్ అర్హత కలిగిన యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం పాఠ్యాంశాల్లో మార్పులు చేపట్టినట్లు అధికారులు వివరించారు. మొదటి సంవత్సరం పాఠ్యాంశాలను జాతీయ విద్యా ప్రమాణాలకు అనుగుణంగా రూపొందించడంతో పాటు పాత అంశాలను తొలగించి నవీకరించిన పాఠ్యాంశాలను ప్రవేశపెట్టారు. క్యూ ఆర్ కోడ్‌లతో కూడిన పాఠ్యపుస్తకాలు అందుబాటులోకి తీసుకురావడంతో విద్యార్థులు మొబైల్ ఫోన్ల ద్వారా వీడియో పాఠాలు, డిజిటల్ అధ్యయన సామగ్రిని వినియోగించుకునే అవకాశం కల్పించారు.

సమగ్ర శిక్ష పథకం కింద ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించారు. ఆధునిక మరుగుదొడ్లు, క్రీడా సదుపాయాలు, పర్యావరణ క్లబ్‌లు, కంప్యూటర్ గదులు, గ్రంథాలయాల అభివృద్ధి, ప్రయోగశాలల కోసం కోట్ల రూపాయలు విడుదల చేశారు. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, పోషకాహార అల్పాహారం, మధ్యాహ్న భోజనం వంటి సంక్షేమ పథకాలు కూడా కొనసాగుతున్నాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పెరుగుతున్న ప్రవేశాలు విద్యా రంగంలో చోటుచేసుకున్న సంస్కరణలకు నిదర్శనమని అధికారులు పేర్కొన్నారు. నాణ్యమైన బోధన, డిజిటల్ విద్య, ఆధునిక మౌలిక వసతులు, పరిశ్రమలతో అనుసంధానం, ఉద్యోగ అవకాశాలు, సంక్షేమ చర్యలతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు విద్యార్థులకు ప్రాధాన్య విద్యాసంస్థలుగా మారుతున్నాయని వెల్లడించారు.

## రామప్ప ఆలయ అభివృద్ధి పనుల పరిశీలన

- రూ.61.99 కోట్ల ప్రసాద్ పథకం పనులపై సమీక్ష
- నాణ్యతతో గడువులోపు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం
- మంత్రి సీతక్క, కలెక్టర్ హేమంత్ సంయుక్తంగా తనిఖీ
- భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనే లక్ష్యమని వెల్లడి



ములుగు, ఆగస్టు 4 : వెంకటాపూర్ మండలం పాలంపేటలోని ప్రపంచ వారసత్వ కట్టడం రామప్ప దేవాల యం వద్ద ప్రసాద్ పథకం కింద రూ.61.99 కోట్ల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పను లను రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ (సీతక్క), జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదే వరావుతో కలిసి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిపై అధికా రులతో సమీక్ష నిర్వహించి, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో జరుగుతున్న మౌలిక వసతుల అభివృద్ధి పనులు, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, పర్యాటక అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలపై అధికారులు మంత్రికి వివరించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, పనుల అమలులో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా చూడాలని మంత్రి సూచించారు.

రామప్ప దేవాలయం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన వారసత్వ కట్టడం కావడంతో అభివృద్ధి పనులు ఆలయ ప్రాచీనతకు ఎలాంటి భంగం కలగకుండా చేపట్టాలని మంత్రి స్పష్టం చేశారు. వారసత్వ సంపదను పరిరక్షిస్తూ భక్తులు, పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా అన్ని పనులు కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ ప్రసాద్ పథకం కింద చేపడుతున్న అన్ని పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. నిర్ణయించిన గడువులోపు పనులు పూర్తయ్యేలా సంబంధిత శాఖల మధ్య సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పనుల నాణ్యతపై రాజీ పడకుండా అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహి ంచాలని సూచించారు.రామప్ప ఆలయాన్ని సందర్శించే దేశ, విదేశీ పర్యాటకులకు మరింత మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని అధికారులు తెలిపారు. రహదారులు, పర్యాటక సౌకర్యాలు, ఇతర మౌలిక వసతులను బలోపేతం చేయడం ద్వారా ఆలయాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్‌రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌ప ర్సన్ రేగ కళ్యాణి, పంచాయతీరాజ్ డైరెక్టర్ భగవాన్‌రెడ్డి, పర్యాటక శాఖ డీఈ నటరాజ్, ఏఈ విజయ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలి

- నూతన భవనాలను ప్రారంభించిన మంత్రి సీతక్క
- కష్టపడి చదివి రాష్ట్రంలో తొలి స్థానంలో నిలవాలని పిలుపు
- ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యపై దృష్టి
- రామప్ప ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి

ములుగు, ఆగస్టు 4 : విద్యార్థులు ఇష్టంతో, కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, పోటీ ప్రపంచంలో ప్రతిభ చాటాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు. మంగళవారం వెంకటాపూర్ మండలం జవహర్‌నగర్ గ్రామంలో సమగ్ర శిక్ష పథకం కింద రూ.2.30 కోట్ల వ్యయంతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నూతన భవనం, అదనపు తరగతి గదులు, ప్రయోగశాల భవనాలను జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మంత్రి సీతక్క మాట్లాడుతూ, ప్రతి విద్యార్థికి కంప్యూటర్ విద్యపై అవగాహన ఎంతో అవసరమని అన్నారు. పట్టుదలతో చదివితే సాధించలేనిది ఏదీ లేదని పేర్కొన్నారు. గొప్ప విద్యను అభ్యసించి సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని, విద్యతో పాటు సంస్కారం, క్రమశిక్షణ, ధ్యానం కూడా జీవితంలో ముఖ్యమని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రైవేటు విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోని విధంగా నాణ్యమైన విద్య అందించాలని ఉపాధ్యాయులకు మంత్రి సూచించారు. ఆధునిక బోధనా పద్ధతులను అనుసరించి విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. రానున్న పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలోనే ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. ప్రభుత్వం విద్యారంగానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, పాఠశాలల్లో విద్యాబోధన, మధ్యాహ్న భోజన నాణ్యతను పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు వెల్లడించారు.

మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ చాటుతున్నారని, విద్యార్థినులు ఆత్మవిశ్వాసంతో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని, పర్యావరణ పరిరక్షణలో

## ఈ నెల 6 వ తేదీన పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

- విద్యార్థుల మహా ధర్నా విజయంతం చేయాలి ఎస్ఎఫ్ఐ
- విద్యార్థుల సమస్యల పరిష్కారం, ప్రభుత్వ విద్య పరిరక్షణే ధ్యేయం ఎస్ఎఫ్ఐ
- షాద్ నగర్ డివిజన్ కార్యదర్శి వడ్ల శ్రీకాంత్
- షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు విజ్ఞాన్ డిగ్రీ విద్యార్థులతో సమావేశం








ఆదాబ్ సైబరాబాద్ షాద్ నగర్ ఆగస్ట్04:విద్యార్థుల సమస్యల పరిష్కారం, విద్యా హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ విద్య బలోపేతమే లక్ష్యంగా ఈనెల 6న హైదరాబాద్లోని ఇందిరా పార్క్ (ధర్నా చౌక్) వద్ద నిర్వహించనున్న 'ఛలో హైదరాబాద్' కార్యక్రమాన్ని మేరకు మంగళవారం షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ డివిజన్ కార్యదర్శి వడ్ల శ్రీకాంత్ విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ పిలుపునిచ్చింది.శ్రీకాంత్ మాట్లాడుతూ.. విద్యా రంగంలో ఎదురవుతున్న సమస్యలపై పోరాడేందుకు, దుకు ప్రభుత్వ విద్యను కాపాడుకు నేందుకు 'ఛలో హైదరాబాద్' కార్యక్రమాన్ని తలపెట్టినట్టు తెలిపారు. విద్యార్థులందరూ ఐక్యంగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. విద్యార్థుల హక్కుల సాధన కోసం కార్యక్రమానికి షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్వహించే ఈ పోరాటాన్ని జయప్రదం చేయడం ప్రతి విద్యార్థి బాధ్యత అని పేర్కొన్నారు. 6న జరిగే ధర్నా చౌక్ విద్యార్థులతో పాటు పరిసర ప్రాంతాల కళాశాలల విద్యా ర్థులు భారీ సంఖ్యలో తరలిరావాలని వారు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్ర మంలో ఎస్ఎఫ్ఐ టౌన్ ఉపాధ్యక్షులు అదిల్, చరణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, రాంచరణ్, తరుణ్,రాజేష్, శ్రీనేతన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మధుమేహం ఉన్నవారికి వరం విటమిన్ డి.. సైంటిస్టుల అధ్యయనంలో వెల్లడి..




విటమిన్ డి శరీరానికి అత్యంత అవసరమైన పోషకాలలో ఒకటి. దీనిని సన్‌షైన్ విటమిన్ అని కూడా పిలుస్తారు. ఎముకల ఆరోగ్యంతోపాటు శరీరంలోని అనేక కీలక వ్యవస్థలు సక్రమంగా పనిచేయడానికి ఇది అవసరం. ఒక అధ్యయనం ప్రకారం విటమిన్ డి క్లోమగ్రంథి (ప్యాంక్రియాస్)లో ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేసి, నిల్వ చేసి, విడుదల చేసే బీటా కణాల పనితీరును మెరుగుపరచడంలో సహాయపడే అవకాశం ఉందని పరిశోధకులు గుర్తించారు. దీంతో మధుమేహం చికిత్సలో విటమిన్ డి పాత్రపై కొత్త ఆశలు కనిపిస్తున్నాయి. పరిశోధకుల ప్రకారం శరీరంలో విటమిన్ డి స్థాయిలు ఎక్కువగా ఉండటం వల్ల మధుమేహం వచ్చే ప్రమాదం తక్కువగా ఉండే అవకాశం ఉంటుంది. విటమిన్ డి రిసెప్టర్‌ను చురుకుగా చేయడం ద్వారా శరీరంలోని వాపులను తగ్గించే జన్యువుల పనితీరు మెరుగుపడి, ఒత్తిడిలో కూడా బీటా కణాలు మనుగడ సాగించేందుకు తోడ్పడతాయని అధ్యయనం పేర్కొంది. అయితే కేవలం విటమిన్ డి ఒక్కటే బీటా కణాలను పూర్తిగా రక్షించలేదని కూడా పరిశోధకులు వెల్లడించారు.సూర్యకాంతి తగలాలి..శరీరంలో విటమిన్ డి లోపం రాకుండా ఉండాలంటే ప్రతిరోజూ కొంతసేపు సూర్యరశ్మిలో గడపడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. రోజుకు కనీసం ఐదు నిమిషాలపాటు ఎండలో ఉండటం వల్ల చర్మంలో ఉండే కొలెస్ట్రాల్‌పై సూర్యుని అతినీలలోహిత కిరణాలు ప్రభావం చూపి విటమిన్ డిగా మారుతుంది. అలాగే వారానికి కనీసం మూడు రోజులైనా ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల మధ్య సూర్యరశ్మి శరీరానికి అందితే విటమిన్ డి స్థాయిలు పెరగడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఆహారంలో విటమిన్ డి సమృద్ధిగా ఉండే పదార్థాలను చేర్చుకోవడం కూడా అవసరం. ముఖ్యంగా పుట్టగొడుగులు, గుడ్డు పచ్చసొన, కాడ్ లివర్ ఆయిల్, కొవ్వు ఎక్కువగా ఉండే చేపలు వంటి ఆహారాల్లో విటమిన్ డి లభిస్తుంది.

ఈ ఆహారాలను తీసుకుంటే..

సోయా పాలు, మజ్జిగ వంటి పానీయాలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం కూడా విటమిన్ డి అందించడంలో సహాయపడుతుందని పేర్కొన్నారు. అయితే ఇతర విటమిన్ డి ఫోర్టిఫైడ్ పానీయాలను తీసుకునే ముందు పోషకాహార నిపుణుల సలహా తీసుకోవడం మంచిది. విటమిన్ డి లోపం ఉన్నట్లు వైద్య పరీక్షల్లో నిర్ధారణ అయినప్పుడు మాత్రమే వైద్యుల పర్యవేక్షణలో విటమిన్ డి సప్లిమెంట్లను తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. స్వయంగా మందులు వాడటం ఆరోగ్యానికి హానికరమవుతుందని హెచ్చరిస్తున్నారు. విటమిన్ డి ఎక్కువగా కాడ్ లివర్ ఫిష్ ఆయిల్, ఎండబెట్టిన షిటాకే పుట్టగొడుగులు, గుడ్లు, పూర్తి పాలతో తయారుచేసిన మజ్జిగ, చెడార్ లేదా లభిస్తుంది.

## వీధి వ్యాపారుల చట్టం 2014ను కాలరాస్తున్నది అధికారులు, ప్రజాప్రతినిధులే

- కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్
- ఇప్పటికైనా వీధి వ్యాపారుల చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్
- వ్యాపారులను వేధించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి
- త్వరలో జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేస్తామని వెల్లడి



ఆదాబ్ సైబరాబాద్ షాద్ నగర్, ఆగస్ట్ 04:ప్రజలకు నిత్యావసర వస్తువులు తొలుత అందుబాటులో ఉంచేది వీధి వ్యాపారులేనని, అలాంటి వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని కార్మిక సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ అన్నారు. వీధి వ్యాపారుల జీవనోపాధిని రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం వీధి వ్యాపారుల (జీవనోపాధి రక్షణ మరియు వీధి వ్యాపార నియంత్రణ) చట్టం--2014ను తీసుకొచ్చిందని, అయితే ఆ చట్టాన్ని అమలు చేయాల్సిన అధికారులే దానిని నిర్లక్ష్యం చేస్తూ వీధి వ్యాపారులను వేధించడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు. షాద్‌నగర్‌లో రోడ్డు విస్తరణ పేరుతో జరిగిన చర్యల్లో ప్రధానంగా వీధి వ్యాపారుల డబ్బాలు, బండ్లనే తొలగించారని, అయితే పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టిన భవనాలపై అదే స్థాయిలో చర్యలు తీసుకున్నారా అనే ప్రశ్నకు అధికారులు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

వీధి వ్యాపారులు ఇబ్బందికరమైన ప్రాంతాల్లో వ్యాపారం నిర్వహిస్తే, చట్టం ప్రకారం టౌన్ వెండింగ్ కమిటీ సమావేశమై వారికి ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కానీ షాద్‌నగర్‌లో అలాంటి విధానం అమలులో కనిపించడం లేదని ఆయన అన్నారు. చౌరస్తా ప్రాంతంలో సమస్య ఉందనే పేరుతో టెలిఫోన్ ఎక్స్చేంజ్, పాల కేంద్రం గోడ సమీపంలో ఉన్న వీధి వ్యాపారుల డబ్బాలను పనికిరాకుండా ధ్వంసం చేశారని, అయితే అక్కడ ఆర్ అండ్ బీ శాఖ నిర్మించిన డ్రైనేజీ అవతలే ఆ డబ్బాలు ఉన్నాయని గుర్తు చేశారు. అదే ప్రాంతంలో ఎదురుగా ఉన్న ఒక బార్ అండ్ రెస్టారెంట్ గోడను మాత్రం కనీసం ముట్టుకోడానికి కూడా అధికారులు ధైర్యం చేయలేదని విమర్శించారు.

వీధి వ్యాపారుల పట్ల వివక్ష చూపుతూ, వారి జీవనోపాధిని దెబ్బతీసే విధంగా వ్యవహరించడం సమంజసం కాదని పినపాక ప్రభాకర్ పేర్కొన్నారు. వెంటనే వీధి వ్యాపారుల చట్టం--2014ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, ఇప్పటి వరకు చట్టాన్ని నిర్లక్ష్యం చేసి వీధి వ్యాపారులను ఇబ్బందులకు గురి చేసిన అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ అంశంపై త్వరలో జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేసి, వీధి వ్యాపారుల హక్కుల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు పినపాక ప్రభాకర్ తెలిపారు.

EDITOR PRINTER AND PUBLISHER OWNED BY BILLALPURSARA SHIVA KUMAR, PRINTING AT RIYAZ PRINTING PRESS, S NO 22-8-161, BEHIND NAYAAB HOTEL, CHATTA BAZAR, HYDERABAD, TELANGANA - 500002 AND PUBLISHED FROM H.NO: 2-1-602, TARAKARAMA NAGAR, YELLAMMABANDA, KUKATPALLY, MEDCHEL- MALKAJGIRI DIST, TELANGANA-500 072. PRGI: TGTEL/26/A4985. PHONE NO: +91 8686861338, +91 81215 50907 EMAIL : shivakumarlal@gmail.com

# తెలంగాణ వ్యాప్తంగా మేఘావృతమైన ఆకాశం - హైదరాబాద్‌కు భారీ వర్ష సూచన



**హైదరాబాద్ :** నైరుతి రుతుపవనాలు కదులికలు చురుగ్గా ఉన్నాయి. వీటి ప్రభావంతో హైదరాబాద్‌లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశముందని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. అంతేకాకుండా ఎల్లో అలర్ట్? కూడా జారీ చేసింది. తెలంగాణ వ్యాప్తంగా ఆకాశం మేఘావృతమై ఉంటుందని, అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. క్యూములోనింబస్ మేఘాల ప్రభావంతో సోమవారం ఉత్తర తెలంగాణతో పాటు హైదరాబాద్‌లో కుండపోత వర్షం కురిసింది. కామారెడ్డిలో అత్యధికంగా 18.2 సెంటీ మీటర్లు, వికారాబాద్, సంగారెడ్డి వంటి జిల్లాల్లో భారీ వర్షపాతం నమోదైనట్టు అధికారులు ప్రకటించారు. హైదరాబాద్‌లో సోమవారం సాయంత్రం తేలికపాటిగా మొదలైన వర్షం రాత్రికి ఉధృతంగా మారింది. గంటల తరబడి కురిసిన వానతో హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాలు, రహదారులు జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లోకి వర్షపు నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. పలు ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు చేరింది. రహదారులపై భారీగా నీరు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అక్కడక్కడ ట్రాఫిక్ స్తంభించడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. హైడ్రా, మున్సిపల్ సిబ్బంది సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు. నీరు నిలిచిన ప్రాంతాల్లో పంపింగ్ మోటార్లతో నీటిని తొలగించే పనులు కొనసాగించారు. ప్రమాదకర ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీ నగర్, మలక్‌పేట్, చంపాపేట్, చాదర్‌ఘాట్, అసెంబ్లీ, లక్డీ కా పూల్, ఖైరతాబాద్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, బాచుపల్లి, నిజాంపేట్, కుత్బుల్లాపూర్‌లో కురిసిన వర్షానికి నీరు రోడ్లపైకి చేరడంతో జనాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కున్నారు. ఈ వర్షంతో నగర జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. మరోవైపు వాతావరణ శాఖ మరో 24 గంటల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. హైదరాబాద్‌తో పాటు మరో 16 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని అధికారులు సూచిస్తున్నారు. నగరంలో గత రాత్రి కురిసిన భారీ వర్షానికి రోడ్లపై నీళ్లు చేరాయి. ఉదయం ప్రజ జీవనానికి ఏ విధంగా ఇబ్బంది ఉండకూడదని హైడ్రా అర్ధరాత్రి 12 గంటల సమయంలోనూ సేవలందించింది. నగరవ్యాప్తంగా వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో హైడ్రా ఇ=ఖీ, వీ=ు బృందాలు సేవలు అందించాయి. రహదారుల్లో నిలిచిన వరద నీటిని సాఫీగా డ్రైనేజీల్లోకి పంపేసింది. వర్షం ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని.., క్షేత్ర స్థాయిలో తలెత్తిన సమస్యల పరిష్కారానికి హైడ్రా అధికారుల సూచనలు చేస్తూ సిబ్బందితో పని చేయించారు. అవసరమైన చోట వెనువెంటనే సహాయక చర్యలతో పరిస్థితులు చేయిదాటిపోకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

# విద్యా వ్యవస్థను సీఎం రేవంత్ నాశనం చేస్తున్నారు



**న్యూఢిల్లీ:** ఇంజనీరింగ్ విద్యార్థులపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ ఖండించారు. విద్యార్థులు, తల్లిదండ్రుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా సీఎం వ్యాఖ్యలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్య పట్ల చిత్తశుద్ధి లేని వ్యక్తి విద్యాశాఖ మంత్రిగా ఉండటం సరైనది కాదని అరవింద్ అన్నారు. విద్యాశాఖ బాధ్యతలను మంత్రి శ్రీధర్ బాబుకు అప్పగిస్తే బాగుంటుందని సూచించా రు. రాష్ట్రంలోని విద్యా వ్యవస్థను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆయన విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ అరవింద్ సవాల్ విసిరారు. ఎవరి సహకారం లేకుండా రేవంత్ రెడ్డి నామినేషన్ పత్రాలు నింపగలరా అని ప్రశ్నించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు కూడా లేవని అరవింద్ ఆరోపించారు. కొన్ని పాఠశాలల్లో బ్లాక్ బోర్డులు, చాక్ పీసులు, విద్యార్థులకు సరైన మరుగుదొడ్లు లేని పరిస్థితి ఉందన్నారు. విద్యాశాఖ మంత్రిగా సీఎం ఒక్క ప్రభుత్వ పాఠశాలను అయినా సందర్శించారా అని ప్రశ్నించారు. ఉన్న పాఠశాలలను అభివృద్ధి చేయకుండా కొత్త పాఠశాలల నిర్మాణం పేరుతో ప్రభుత్వం కమిషన్ల కోసం ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం విద్యారంగంపై పెట్టాలని ఎంపీ అరవింద్ డిమాండ్ చేశారు.

# ప్రపంచ ఆదివాసి దినోత్సవ కరప్రత్రాలు ఆవిష్కరణ




**దమ్మపేట, ఆగస్టు 04 :** ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతుల మీదుగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఈ నెల 9న నిర్వహించే ప్రపంచ ఆదివాసి దినోత్సవ కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కోశాధికారి మాట్లాడుతూ ప్రతి గూడెంలో ఆదివాసి జెండా ఎగురవేయాలన్నారు. జాతి ఐక్యతను చాటాలని, తమ జాతి హక్కులను, చట్టాలను రక్షించడానికి బలమైన ఉద్యమం నిర్మించే దిశగా యువత అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రపంచ ఆదివాసి దినోత్సవం రోజున ప్రతి ఒక్క ఆదివాసి జిల్లా ప్రధాన కేంద్రమైన కొత్తగూడెంలో నిర్వహించే భారీ సాంస్కృతిక ర్యాలీకి హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు తెల్లం రామారావు దొర, ఆదివాసి సంక్షేమ రాష్ట్ర నాయకుడు గడ్డం వెంకటేశ్వరరావు, ఆదివాసి యువ నాయకుడు కాకా రమేశ్ పాల్గొన్నారు.

# ఫ్యాబ్రిక్ డై, సింథటిక్ కలర్స్‌తో మసాలాల తయారీ

**హైదరాబాద్, ఆగస్టు 4 :** హైదరాబాద్‌లో కల్తీ మసాలాల తయారీ కేంద్రాలపై ఆధ్వర్యంలో మెరుపు దాడులు చేశామని భాగ్యనగర సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. 13 మసాలా వ్యాపార సంస్థల్లో తనిఖీలు నిర్వహించామని తెలిపారు. ప్రజల సమాచారం ఆధారంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని చెప్పుకొచ్చారు. 25 టన్నులకుపైగా కల్తీ మసాలాలు స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. కల్తీ మసాలాల కేసుల్లో ముగ్గురిని అరెస్ట్ చేశామని అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి, బాలాపూర్ పోలీస్ స్టేషన్లలో మూడు కేసులు నమోదు అయ్యాయని వెల్లడించారు. వాము, జీలకర్ర, లవంగం, షాజీరా, ఆవాలు సహా పలు మసాలాల్లో కల్తీ చేసినట్లు గుర్తించామని తెలిపారు. ఆ మసాలాల్లో హానికర రసాయనాలు..ఫ్యాబ్రిక్ డైలు, సింథటిక్ కలర్స్‌తో మసాలాల తయారీ చేస్తున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. టాల్కమ్ పౌడర్, ఇండస్ట్రియల్ డైలు, రైస్ బ్రాన్ ఆయిల్ వినియోగిస్తున్నట్లు గుర్తించామని చెప్పారు.



మసాలాలకు మెరుపు కోసం హానికర రసాయనాలను వినియోగిస్తున్నారని తెలిపారు. రంగులు వేసి నాణ్యమైన మసాలాల మాదిరిగా విక్రయిస్తున్నారని చెప్పుకొచ్చారు. 89 టన్నులకుపైగా ముడి పదార్థాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఆహార భద్రత చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కల్తీ మసాలాల నమూనాలను ల్యాబ్ పరీక్షలకు పంపామని వెల్లడించారు. ఈ మసాలాలతో కేన్సర్..కల్తీ ఆహారం వల్ల కాలేయం, మూత్రపిండాలకు ముప్పు పొంచి ఉందని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. ఈ మసాలాలతో కేన్సర్, అలర్జీలు, జీర్ణ సమస్యలు వచ్చే ప్రమాదమని తెలిపారు. ఎ- ఖీూూ ఏర్పడిన 140 రోజుల్లో 659 ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించామని అన్నారు. 202 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, 246 టన్నుల కల్తీ ఆహారం స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ప్రజలు అనుమానాస్పద ఆహారంపై వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

# ఇక హద్దులు పక్కాగా..గట్టు పంచాయతీలకు తెర




**జమ్మికుంట(కరీంనగర్):** నిజాం కాలంలో చేసిన సర్వేను ప్రమాణికంగా తీసు కుని ఇప్పటి వరకు భూముల సరిహద్దులు నిర్ణయిస్తున్నారు. సాధారణంగా ప్రతి 30ఏళ్లకు ఒకసారి భూ సర్వే చేయాల్సి ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వాలు దానిని నిర్లక్ష్యం చేశాయి. దీంతో ప్రభుత్వ భూములు సైతం కబ్జా కావడంతోపాటు సరిహద్దు వివాదాలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు భూభారతి రీసర్వే ప్రక్రియను అత్యాధునికమైన డీజీపీఎస్ (డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషన్ సిస్టమ్) విధానం ద్వారా నిర్వహిస్తోంది. ఈ సర్వేకు భూ భారతి పోర్టల్ ద్వారా జీపీఎస్ వెరిఫైడ్ ల్యాండ్ మ్యాపింగ్ సాంకే తికతను ఉపయోగిస్తున్నారు. ఉపగ్రహ ఆధారిత అక్షాంశాలు, రేఖాంశాలు ద్వారా భూమి సరిహద్దులను డిజిటల్‌గా లాక్ చేస్తారు. దీనివల్ల ఒకరి భూమిని మరొకరు క్లెయిమ్ చేసుకునే అవకాశం ఉండదు. గ్రామాల్లో ప్రధాన సమస్యలైన గెట్లు జరపడం, ఒకరి భూమిని మరొకరు ఆక్రమించుకోవడం, ప్రభుత్వ భూమిని కబ్జా చేసి, సంక్షేమ పథకాలను దొడ్డిదారిన పొందుతున్నటువంటి వారికి ఈ భూ భారతి చట్టం ద్వారా చెక్ పడనుంది. సాగు భూ ముల రిజిస్ట్రేషన్లలో సరిహద్దు మ్యాప్‌లను అను సంధానిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త నిబంధన లను అమల్లోకి తెచ్చింది. ప్రతి పట్టాదారుకు భూధార్ అనే పేరుతో ఒక నంబర్‌ను కేటాయి ంచి, వారికి సంబంధించిన పూర్తి భూమి వివరాలు అందు లో పొందుప రుచుతారు. క్యూ ఆర్ కోడ్‌ను కేటాయించి, ఎల్‌పీఎమ్ విధానం (ల్యాండ్ పార్సిల్ మ్యాప్) ద్వారా రైతులకు సంబంధించిన పూర్తి వివరాలను క్రోడీకరించ నున్నారు. రెవెన్యూ రికార్డులు, క్షేత్రస్థాయి సరిహ ద్దులు ఒకేలా ఉండేలా చూసి వివాద రహిత భూ మిగా గుర్తిసారు. రాష్ట్రవ్యాప్తంగా రీ-సర్వే పూర్తయిన తర్వాత ప్రతి భూమికి ఒక ప్రత్యేక భూధార్ నంబర్‌ను కేటాయిస్తున్నారు. మనిషికి ఆధార్ కార్డు ఎలాగో, భూమికి ఈ భూధార్ కార్డు అలా పనిచేస్తుంది. ఇందులో భూమి విస్తీర్ణం, సరిహద్దుల మ్యాప్ డిజిటల్‌గా లింక్ అయి ఉంటాయి. ప్రతీ మండలంలోని ఒక్కో గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంచుకున్న ప్రభుత్వం.. ఆయా గ్రామాల్లో భూభారతి ద్వారా భూముల సర్వేను చేస్తోంది. జిల్లాలోని జమ్మికుంట మండలంలో విలాసాగర్ గ్రామం ప్రభుత్వం ఎంచుకున్న పైలట్ ప్రాజెక్ట్‌ల్లో ఒకటి. విలాసాగర్‌లో మొత్తం 386 సర్వే నెంబర్లు ఉండగా, అందులో 1,423 ఎకరాల 24 గుంటల భూమి ఉంది. 15 సర్వే నంబర్లలో 139 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. 371 సర్వే నంబర్లలో 492 మంది రైతులకు సంబంధించిన 951 ఎకరాల భూమి ఉంది. మిగిలిన 333 ఎకరాల భూమి మానేరు వాగులో భాగంగా అధికారులు తేల్చారు.

# నీ సూసైడ్ నోట్ ఆధారంగానే కాంగ్రెస్ సర్కార్‌పై పోరాటం



**హైదరాబాద్ :** డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నియోజకవర్గం లో ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వడం లేదని ఆత్మహత్యాయత్నం చేసిన నిరుద్యోగి వేణు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలిసి ందే. ఈ మేరకు వేణును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫోన్ ద్వారా పరా మర్శించారు. బీఆర్ఎస్ నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి ఆత్మహత్యాయత్నం చేసిన వేణుని ఆసుపత్రిలో పరామర్శించి కేటీఆర్ చేత ఫోన్ మాట్లాడించగా. వేణుకు ధైర్యం చెప్పిన కేటీఆ ర్ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం లేదని, నోటిఫికేషన్ల కోసమే ఆత్మహత్యాయత్నం చేసుకుంటే.. తాను వ్యక్తిగత ప్రేమ వ్యవహారంతో ఆత్మహత్యాయత్నం చేసినట్టు కాంగ్రెస్ ప్రభుత్వం తనపై దుష్ప్రచారం చేస్తోందని వేణు కేటీఆర్‌తో ఆవేదన పంచుకున్నాడు. మా అమ్మ మానసిక వికలాంగురాలు. తనకు సొంత ఇల్లు లేనప్పటికీ కక్ష పూరితంగానే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వ లేదన్నాడు. మా వేణు రాసింది సూసైడ్ నోట్ కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఛార్జ్ షీట్ అని ప్రెస్ మీట్ పెట్టి గట్టిగా మాట్లాడటం జరిగింది. దాని ఆధారంగానే కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తామని, రాగానే దాని ఆధారంగానే న్యాయం చేస్తామని కేటీఆర్ వేణుకు భరోసానిచ్చారు.

# 'ప్రభుత్వ నిర్లక్ష్యంతో సంక్షోభంలోకి వ్యవసాయ రంగం



**కోదాడ, ఆగస్టు 04 :** రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో వ్యవసాయ రంగం సంక్షోభంలోకి నెట్టివే యబడుతుందని, ఎన్నికల్లో రైతులకు అండగా ఉంటామని, వ్యవసాయాన్ని లాభసాటిగా మారు స్తామని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు రైతులను దగా చేస్తుందని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలం టూ ముఖ్య నాయకులతో కలిసి ఆర్డీఓ సూర్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంట సాగు ప్రారంభ దశలో రైతులకు అవసరమైన క్రాప్ లోన్ల విషయంలో ప్రభుత్వం పూర్తిగా చేతులెత్తేసిందన్నారు. గతంలో ప్రతి ఏడాది రైతులు పంట రుణాలను సులభంగా రెన్యువల్ చేసుకునేవారని ప్రస్తుతం బ్యాంకులో పాత రుణ మొత్తం అసలు, వడ్డీతో సహా చెల్లిస్తేనే కొత్త రుణాలు ఇస్తామని రైతులను తీవ్రంగా వేధిస్తున్నారన్నారు. బ్యాంకులపై ప్రభుత్వానికి నియంత్రణ లేకపోవడం వల్ల రైతులు మళ్లీ ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. ప్రభుత్వం 24 గంటల ఉచిత విద్యుత్ హామీని నిలబెట్టుకోలేదని, లో వోల్టేజీతో , ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయని, సకాలంలో నీరందకపోతే పంటలు ఎండిపోవడం ఖాయమని ప్రభుత్వం ప్రకటనలకు మాత్రమే పరిమితమైందన్నారు. మార్క్ ఫెడ్ ద్వారా ఎరువుల రవాణాకిచ్చే ఫ్రైవేట్ ఆన్ లారీ (ఎఫ్ ఓ ఎల్) రాయితీని ప్రభుత్వం రద్దు చేయడం దురదృష్టకరమన్నా రు. ఈ నిర్ణయంతో పీఏసీఎస్‌లు, డీలర్లు అదనపు రవాణా ఖర్చులు భరించాల్సి వస్తుందని ఈ భారం రైతుల పైనే పడుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎరువుల కొరత ఏర్పడి బ్లాక్ మార్కెట్ పెరిగే ప్రమాదం ఉందన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించకపోతే తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామన్నారు.

# చేనేత మగ్గంతో అద్భుతం - 170 నిమిషాల్లోనే అగ్గిపెట్టెలో పట్టే పట్టుచీర తయారీ

**రాజన్న సిరిసిల్ల జిల్లా :** రంగురంగుల దారాలను మగ్గంపై పేర్చి, తమ ఊపిరిని నూలు పోగులుగా మలచి, అద్భుతమైన వస్త్రాలను సృష్టించే వారే చేనేత కార్మికులు. చేనేత అంటే కేవలం ఒక వృత్తి కాదు. తెలం గాణ సంస్కృతి, వారసత్వానికి, కళా వైభవానికి సజీవ రూపం. అలాంటి గొప్ప కళ గురించి ఇప్పుడు విస్తృతంగా మాట్లాడుకునే విధంగా చేశాడు ఈ నేతన్న. అంతే కాకుండా చేనేత వృత్తి గురించి నిరంతరం ప్రపంచానికి చాటి చేప్పే ప్రయత్నం చేస్తున్నట్లు చెబుతున్నారు. ఎంత కళా నైపుణ్యమున్న చేనేత కార్మికుడైనా పట్టు చీరను నేయాలంటే కనీసంగా ఒక్కరోజు పడుతుంది. అలాంటిది కేవలం 170 నిమిషా ల్లో చీరను నేసి అగ్గిపెట్టెలో పట్టే విధంగా రికార్డు నెలకొల్పారు రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణానికి చెందిన చేనేత కార్మికుడు వెల్ది హరిప్రసాద్. ఆగస్టు 7న అంతర్జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని సిరిసిల్ల నేతన్నల కళా నైపుణ్యం, వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఈ సాహసం చేశారు. అను కున్న సమయం కన్నా ముందుగానే చీరను నేసి, అందరి నుంచి ప్రశంసలు అందుకుంటున్నారు



హరిప్రసాద్.చేనేత చరిత్రలో మైలురాయి : ఆగస్టు 3న ఉదయం 9:30 గంటలకు పట్టుచీర నేతను హరిప్రసాద్ తన యంత్రంలో పెట్టి ప్రారంభించాడు. 5.5 మీటర్ల పొడవు, 45 అంగుళాల వెడల్పు, 175 గ్రాముల బరువున్న చీరను 170 నిమిషాల్లో అంటే సరిగ్గా 12:20కి వేగంగా పూర్తి చేశాడు. ప్రత్యేక నైపుణ్యంతో ఆ చీరను మడిచి, ప్రముఖుల సమక్షంలో సాధారణ అగ్గిపెట్టెలో పెట్టి తన ప్రతిభను ప్రదర్శించారు. ఈ చీర తయారీలో సుమారు 10,500 వెఫ్ట్ పోగులు, 1,500 వార్పు పోగులు ఏమాత్రం తీసిపోకుండా సంప్రదాయ చేనేత మగ్గంపైనే ఈ అరుదైన ఘనత సాధించడం చేనేత చరిత్రలో చర్చనీయాంశంగా మారింది. ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్, గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్?లో నమోదు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ రికార్డును సాధించడం కోసం హరిప్రసాద్ ఏడాది కాలంగా రోజుకు 3 నుంచి 4 గంటల పాటు సాధన చేసినట్లు తెలిపారు."నేను ఒక సంవత్సర కాలంగా కష్టపడ్డాను. రోజుకు 3 గంటల చొప్పున నేసి చీరల తయారీ చేసేవాడిని. మరమగ్గంతో పోటీ పడాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేయడం సంతోషం గా ఉంది. ఈ చీర 10,500 వెఫ్ట్ పోగులు, 1,500 వార్పు పోగులతో 175 గ్రాముల బరువు ఉంటుంది. గతంలో +-20 లోగో నేసి ప్రధాని మోదీ గారికి పంపాం. 95వ మన్ కీ బాత్ కార్యక్రమంలో నా గురించి, మా సిరిసిల్ల పట్టణం గురించి మోదీ ప్రత్యేకంగా మాట్లాడా రు." - వెల్ది హరిప్రసాద్, చీరను నేసిన కార్మికు డుఒక చీరను ఎంత నైపుణ్యం ఉన్న నేత కార్మికుడు నేసినా కనీసం ఒక రోజు పడుతుంది. మర మగ్గం (ఆధునిక యంత్రం) మీద నేసినా అంతకన్నా ఎక్కువ సమయమే పడుతుంది. అలాంటిది మరమగ్గంతో పోటీ పడి, ఈ ఘనతను సాధించానని చెబుతున్నాడు హరి ప్రసాద్. శరీరంలోని అన్ని అవయవాలను ఏకీకృతం చేస్తే తప్ప ఇంత తక్కువ సమయంలో చీర నేయడం సాధ్యం కాదని చెబుతున్నాడు.